# విశాలాంధ్ర

## ప్రకాశం
## బాపట్ల

ఆదివారం 12 మే 2024 8 పేజీలు

# గప్...చుప్

- ప్రచార పర్వానికి తెర
- జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్
- ప్రలోభాలకు తెరతీసిన నేతలు
- ఓటుకు రూ.2వేల నుంచి 3వేలు పంపిణీ
- ఏరులై పారుతున్న మద్యం

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వానికి తెరపడింది. శనివారం సాయంత్రం 5 గంటలకల్లా మైకులన్నీ మూగబోయాయి. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరగనుండటంతో జిల్లా అధికార యంత్రాంగం పోలీసుశాఖ పోలింగ్‌పై దృష్టి సారించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసేవరకు సీఆర్‌పీసీ 1973 చట్టం క్రింద 144 సెక్షన్ విధించారు. ఈ నిషేదాజ్ఞల ప్రకారం పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శనివారం రాత్రి నుంచే సభలు, సమావేశాలు, ర్యాలీలు విధించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినదగ్గర నుంచి పోటీ చేయాలని భావించిన అభ్యర్థులు తదనంతరం బరిలో ఉన్న వైసీపీ, టీడీపీ, ఇండియా కూటమి అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గెలుపుపై ఎవరికివారే ధీమా వ్యక్తం చేస్తూ ఎండ తీవ్రతను లెక్కచేయకుండా ప్రచారం చేశారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేసిన వైసీపీ, టీడీపీ, అభ్యర్థులతో పాటు వారు కుటుంబ సభ్యులు కూడా ఈ ఎన్నికల్లో వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. శనివారం ప్రచారానికి తెరపడటంతో ఇప్పటి వరకు ప్రచారంలో కవర్‌చేయని గ్రామాలపై నేతలు దృష్టి పెట్టి శనివారం ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెస్ట్ లేకుండా ప్రచారం చేపట్టారు. ఆయా నియోజకవర్గాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపైన ప్రత్యేక మ్యానిఫెస్టో విడుదల చేసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు ఎంపీ అభ్యర్థులు కూడా ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఇక ప్రచార పర్వానికి తెరపడటంతో జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ నిషేధ ఆజ్ఞలు విధించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా బార్ అండ్ రెస్టారెంట్‌లు, వైన్‌షాప్‌లు, క్లబ్‌లు సీజ్ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో 200 మీటర్ల దూరం వరకు ఐదుగురు అంతకుమించి గుమికూడకుండా ఇప్పటికే పోలీసులు పహారా నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు మరో 24 గంటలు మాత్రమే సమయం ఉండటంతో ఎన్నికల సిబ్బంది కూడా పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. పోలింగ్ సామాగ్రిని కూడా సిద్ధం చేశారు. పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు ఆర్టీసి బస్సులు సిద్ధంగా ఉన్నాయి. వీరిపై కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ప్రలోభాల పర్వం..**

సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడటంతో ప్రలోభాలకు తెరలేపారు. ఇప్పటి వరకు ప్రచారంతో ఓటర్లను ప్రసన్నం మిగతా 2 లో

## దిగ్విజయంగా సురేష్ ఎన్నికల ప్రచారం

- ఎండలను లెక్కచేయకుండా నియోజకవర్గంలో ప్రచారం
- కొండేపి వైసీపీ క్యాడర్‌లో గెలుపు ధీమా

**విశాలాంధ్ర-కొండేపి :** కొండేపి వైసీపీ అభ్యర్థి, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎన్నికల ప్రచారం దిగ్విజయంగా ముగిసింది. నియోజకవర్గం లోకి కొద్దిరోజులు ముందు అడుగుపెట్టినప్పటికి తక్కువ సమయంలోనే ప్రణాళిక వేసుకొని నియోజకవర్గం మొత్తం కలియతిరిగి 112 గ్రామ పంచాయతీల్లో ప్రచారం చేసి క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా అలుపెరుగకుండా ఆయన చేసిన ప్రచారంతో వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో గెలుపు ధీమా ఏర్పడింది. కొండపి నియోజకవర్గం లోని పలు తారు రోడ్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించారు. నియోజకవర్గంలోని మొత్తం 27 రోడ్ల మరమ్మతుల మిగతా 2 లో


కోన వెంకట్‌ను అరెస్టు చేయాలి 2 లో...

కాంగ్రెస్ అభ్యర్థి జావిద్ అన్వర్ ప్రచారం 4 లో...

ఓటుతో వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకండి 5 లో...

ఇండియా కూటమికి అండగా నిలవండి 8 లో...


## దళితుడిపై దాడి చేసిన కోన వెంకట్‌ను అరెస్ట్ చేయాలి

- స్టేషన్ ముట్టడించిన బాధిత కుటుంబీకులు, బంధువులు
- స్టేషన్‌లో కోన వెంకట్ తనపై దాడి చేశాడని తెలిపిన బాధితుడు రాజేష్
- వైసీపీని వీడి టీడీపీలో చేరిన రోజే రాజేష్‌పై దాడి
- బాధితునికి అండగా స్టేషన్‌కు వచ్చిన వేగేశన నరేంద్ర వర్మ, అన్నం సతీష్, చీరాల గోవర్ధన్ రెడ్డి

**విశాలాంధ్ర - బాపట్ల :** దళితుడైన కత్తి రాజేష్‌ను బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్న కొడుకు ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ దాడి చేయడంపై బాధిత కుటుంబీకులు బంధువులు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆందోళనకు వ్యక్తం చేసిన సంఘటన శనివారం రాత్రి కర్లపాలెంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు కర్లపాలెం మండలం మిగతా 2 లో

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లాలో 1510 పోలింగ్ కేంద్రాలు
- హద్దు దాటితే ఉపేక్షించం
- మీడియాతో కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్

**విశాలాంధ్ర - బాపట్ల :** ప్రశాంత వాతావరణంలో బాపట్ల జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి సంసిద్ధమయ్యామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. పౌరులు స్వేచ్ఛగా ఓటు వేయడం కొరకు 120 శాతం పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ యంత్రాలు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు.పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులంతా సాయంత్రం నుంచి తమ ప్రచారాలను నిలిపివేయాలన్నారు. ముందస్తు అనుమతి తీసుకుంటేనే కేవలం ఇంటింటా ప్రచారానికి నలుగురితో కలిసి అభ్యర్థి వెళ్లవచ్చున్నారు. హోర్డింగులు, పార్టీ గుర్తులు, కరపత్రాలతో ప్రచారాలు చేయరాదన్నారు. ఎన్నికల సమయంలో ఎగ్జిట్ పోల్స్ ప్రచురణ, ప్రసారాలు నిషేధమన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి మూడు వాహనాలు అనుమతిస్తామన్నారు. ఒక్కొక్క వాహనంలో ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని, అలా చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఎఫ్.ఎస్.టి.ఎస్.ఎస్.టి టీమ్‌లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రూ.5.30కోట్ల విలువచేసే మద్యం, బంగారం,వెండి ఆభరణాలు, బహుమతులు, ప్రచార సామగ్రి మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

## గప్‌చుప్

చేసుకున్న అభ్యర్థులు ఇకనుండి మద్యం, డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసేందుకు దృష్టి సారించారు. ఇప్పటికే జిల్లా కేంద్రమైన ఒంగోలులో వైకాపా అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి మూడు వేల రూపాయలు, టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఓటర్లకు పంపిణీ చేశారు. ఒక్క అడుగు వైసీపీ అభ్యర్థి బాలినేని ముందుకు అడుగు వేసి స్లమ్ ఏరియాలో నివసిస్తున్న ఓటర్లకు బియ్యం బస్తా, కందిపప్పు, ఉల్లిగడ్డలతో సహా పంపిణీ చేస్తున్నారు. 20 నుంచి 50 ఓట్లు ఒకే కుటుంబంలో ఉంటే వారికి ఓటుకు మూడు వేలతో పాటు అదనంగా పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లో ఓటుకు రూ.వెయ్యి నుంచి 2 వేల వరకు పంపిణీ జరుగుతుంది. దర్శి నియోజకవర్గంలో మాత్రం 2వేల నుంచి 3 వేల వరకు వైకాపా, టీడీపీ అభ్యర్థులు పంపిణీ చేస్తున్నారు. ఎక్కడికక్కడ ఓటర్లను ప్రలోభాలకు లోబరుచుకునేందుకు సామదాన దండోపాయాలు ఉపయోగిస్తున్నారు. ఇప్పటికే వైసీపీ వారు తెలుగుదేశంలోకి - తెలుగుదేశం వారు వైసీపీలోకి వలసల పర్వం ఇంకా కొనసాగుతుంది. మొత్తం మీద ఈ ఎన్నికల్లో వైసీపీ టీడీపీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు, ప్రతి వ్యూహాలు వేసుకుంటూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

తదితరమైన వాటిని సీజ్ చేశామన్నారు.సి-విజిల్ యాప్‌లో వచ్చిన 735 ఫిర్యాదులను 32 నిమిషాల్లోనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. కోడ్ ఉల్లంఘించిన నలుగురు రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేశామని, 31 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, 42 మంది వాలంటీర్లను తొలగించామన్నారు.రాజ్యాంగం కల్పించిన ఎంతో విలువైన ఓటు హక్కును పౌరులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.గత ఎన్నికలలో సుమారుగా 86శాతం ఓటింగ్ జరగ్గా,ప్రస్తుతం మరింత పెరగాలన్నారు.ఓటర్లు చైతన్యవంతులై ఖచ్చితంగా ఓటు వేయాలని ఆయన సూచించారు.వృద్ధులు,దివ్యాంగుల కొరకు సక్షం యాప్ అమల్లోకి వచ్చిందని,ముందస్తుగా నమోదు చేసుకున్నవారికి వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్నికలు సమీపించినందున ఈసిఐ డ్రైడేగా ప్రకటించడంతో మద్యం విక్రయాలను నిలిపి వేశామని కలెక్టర్ చెప్పారు.రెండు వాహనాలు స్వాధీనం చేసుకోగా,లౌడ్ స్పీకర్‌పై 9 కేసులు, అక్రమ మద్యంపై 14కేసులు,మరో 19 మంది మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు.పోలింగ్ రోజున బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపినా,ముందస్తు అనుమతి లేకుండా పత్రికలలో ముద్రించడం,టీవీ చానల్స్‌లో ప్రసారాలు చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు.1,030 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసి కలెక్టరేట్ నుంచి నిఘా ఉంచుతామన్నారు.సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ యంత్రాలు ఒంగోలులోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరుస్తారన్నారు.ఎన్నికల సమయంలో బాపట్ల జిల్లాలో గొడవలు,అల్లర్లు నియంత్రణకు పదివేల మందిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని,144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు అయిదుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడరాదన్నారు.అక్రమ మద్యం,నగదు,బహుమతులతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పోలీస్ పెట్రోలింగ్ టీమ్‌లు సంచరిస్తాయన్నారు.మిగిలిన టీమ్‌లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు.రానున్న 48 గంటలలో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు.జిల్లాలోని పోలీస్ బలగాలే గాకుండా తమిళనాడు రాష్ట్రం నుండి 250 మంది పోలీసులు, 5 బీఎస్ఎఫ్,3 టీఎస్ఎస్ పీ,1 ఐటీబీపీ కంపెనీల సాయుధ బలగాలు జిల్లాలో విధులు నిర్వహిస్తాయన్నారు.జిల్లాలో మొత్తం 913 పోలింగ్ ప్రాంతాలలో 1,510 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు.269 ప్రాంతాలలో 337 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు.గతంలో జరిగిన గొడవలు,ఇతర అవాంఛనీయ ఘటనలను దృష్టిలో ఉంచుకుని, అదనంగా పోలీసు బందోబస్తు నియమించామన్నారు.ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఈవీఎంలు,ఎన్నికల సామాగ్రితో వెళ్లే పోలింగ్ సిబ్బందికి సాయుధ బలగాలు ఎస్కార్ట్‌గా వెళ్తాయని ఎస్పీ చెప్పారు.పోలింగ్ తదుపరి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లేంతవరకు అత్యధిక ప్రాధాన్యత కింద ఎస్కార్ట్ ఉంటుందన్నారు.వీరి భద్రతకు ఏటువంటి ఆటంకం కలుగకూడదు,ఒకవేళ ఈ రెండు రోజులు ఎవరైనా ఎక్కడైనా గొడవలకు పాల్పడినా,ఈవీఎంలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించినా,పోలింగ్ సిబ్బందిపై గొడవలకు, దౌర్జన్యానికి పాల్పడితే వారిపై అత్యంత తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ జరిగే రోజున పోలీస్ సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి,మాజీ సైనికులు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా: లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎన్నికలలో ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పుట్టిన రోజును పురస్కరించుకొని ముస్లిం సోదరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో ఉల్లగల్లులో ప్రచార కార్యక్రమంలో ఉన్న ఆమెను సినీ నటుడు శివాజీ కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి

అవకాశాలు రావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు, మాజీ టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం యువ నాయకులు మేదరమెట్ల కోదండరామయ్య, మాజీ జెడ్పిటిసిలు వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి కొర్రపాటి బుచ్చిబాబు, శంకరాపురం సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, టిడిపి యూత్ అధ్యక్షులు కుమ్మిత పేరారెడ్డి, మాజీ ఎంపిటిసి సుంకర రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే టీడీపీ ధ్యేయం: స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని టీడీపీ జనసేన బిజెపి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తులకు ఇబ్బందులు కలిగించే విధంగా జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని బలవంతంగా తెస్తున్నారని స్వామి విమర్శించారు. టీడీపీ

సూపర్ 6 పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయన్నారు. పార్టీ ఎప్పుడు మహిళలకు అండగా నిలుస్తుందని గతంలో మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించడం, ఉద్యోగాలు, రాజకీయాల్లో హక్కులు కల్పించి వారిని పెద్ద ఎత్తున ప్రోత్సహించారన్నారు. కొండపి నియోజకవర్గం ప్రజల జీవనాడి అయినా సంఘమేశ్వరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగునీటికి తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. స్థానికంగా గత 20 ఏళ్లుగా మీ మధ్య ఉంటూ మీ కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన తనను ఆదరించి మే 13 జరిగే ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాస్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివ రావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, గుమ్మల వెంకట్రావు, మండవ మురళి, జనసేన నాయకులు కనపర్తి మనోజ్ కుమార్, పల్లపోతు ప్రసాద్, పల్లపోతు రమేష్, పల్లపోతు కోటేశ్వరరావు, అగ్రహారం సర్పంచి షేక్ చిన్న మస్తాన్‌తో పాటు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దిగ్విజయంగా సురేష్ ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి) కోసం 2 కోట్ల 38 లక్షలు మంజూరు చేశారు. అలాగే ఎన్నోరోజులుగా పెండింగ్‌లో ఉన్న సీఎం ఆర్ఎఫ్ దరఖాస్తులను సీఎం

దృష్టికి తీసుకెళ్లి దాదాపు 1కోటి 15 లక్షలను మంజూరు చేయించారు. సొంత నిధులతో బోర్ల మరమ్మతులు చేయించటం, కొన్ని గ్రావెల్ రోడ్డులను సొంత నిధులతో ఏర్పాటు చేయటం, ట్రై సైకిల్ లను పంపిణీ చేయటం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు.

**సీఎం సైతం ప్రత్యేక దృష్టి..**

కొండపి నియోజకవర్గం పై సీఎం జగన్మోహన్ రెడ్డి సైతం ప్రత్యేక దృష్టి సారించారు. గతను రెండుసార్లు ఓటమిపాలు కావడంతో ఈసారి ఎలాగైనా వైసీపీని గెలిపించాలని పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండేపికి పంపటమే కాకుండా సీఎం కూడా ప్రచారంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. బస్సు యాత్రలో భాగంగా నియోజకవర్గం లోని పొన్నలూరు మండలంలో బస చేసి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఆ తరువాత ఎన్నికల ప్రచారం లో భాగంగా టంగుటూరు బహిరంగ సభలో పాల్గొన్న సీఎం మంత్రి సురేష్‌ను గెలిపించాలని చెప్పి క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

**అన్నింటా ముందంజలో సురేష్..**

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి ప్రచారం ముగిసే వరకు అన్ని విషయాల్లోనూ కొండపిలో ఆదిమూలపు సురేష్ ముందంజలో ఉన్నా రు. ప్రచారం నిర్వహణలో, నాయకులను సమన్వయం చేసుకోవడంలోనూ, ఓటర్లను చైతన్యం పరచటంలోనూ, వలస ఓటర్లతో మాట్లాడటం, వలస కార్మికులతో హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేయటంలోనూ సఫలమ య్యారు. మొత్తానికి కొండేపి వైసీపీలో సురేష్ రాకతో కొత్త జోష్ కనిపిస్తోంది.

## కోన వెంకట్‌ను అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) గణపవరం పంచాయతీ లంక మాలపల్లి గ్రామానికి చెందిన కత్తి రాజేష్ శనివారం ఉదయం వైసీపీని వీడి టీడీపీ

అభ్యర్థి వేగేశన సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో కత్తి రాజేష్ తమ దగ్గర నుంచి 8 లక్షల మేర నగదు తీసుకున్నాడని ఆ డబ్బులు ఇవ్వాలని ఆరోపిస్తూ పోలీసులకు వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు.దీంతో కర్లపాలెం పోలీసులు రాజేష్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి స్టేషన్‌లో ఉంచారు. స్టేషన్‌లో ఉన్న తనను కోన వెంకట్ స్టేషన్‌కి వచ్చి ఎస్సై సమక్షంలో తనపై దాడి చేశాడని రాజేష్ మీడియాకు తెలిపారు.అదేవిధంగా ఎస్సై కూడా తనను కొట్టాడని కోన వెంకట్ నిన్ను చంపేస్తానని బెదిరించాడని రాజేష్ చెప్పాడు. కోన వెంకట్ కర్లపాలెం మండలంలో వైసీపీ తరపున విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఇటీవల కాలంలో కోన వెంకట్ పలు గ్రామాల్లో బెదిరింపులకు సైతం దిగుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి.తాం పార్టీలో చేరిన వ్యక్తిని పోలీస్ స్టేషన్ల నిర్బంధించారని విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు స్టేషన్‌కు చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి స్టేషన్‌కి చేరుకొని బాధితుడైన రాజేష్‌కు అండగా నిలిచారు.మా పార్టీలో చేరిన వ్యక్తిని పోలీస్ స్టేషన్లో ఎలా దాడి చేస్తారంటూ నిలదీశారు.ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కోన వెంకట్‌పై కేసు నమోదు చేసేంతవరకు ఇక్కడే ఉంటామని భీష్మించుకుని కూర్చున్నారు.విషయం తెలుసుకున్న బాపట్ల రూరల్ సీఐ హజరత్ బాబు,బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ స్టేషన్‌కు చేరుకొని టీడీపీ నాయకులను సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.అ కార్యకర్తని మా నాయకుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉందని ఎన్నికలు కొన్ని గంటల్లో జరుగుతున్న నేపథ్యంలో ఈ విధంగా దాడులు చేసిన వారిని ఎలా ప్రోత్సహిస్తారని పోలీసులను ప్రశ్నించారు.రాజేష్‌పై దాడి చేసిన కోన వెంకట్ అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వెనకాడబోమని పోలీసులను హెచ్చరించారు.స్టేషన్లో చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతులను కల్పించాలని తహశీల్దార్ జే మధుబాబు సెక్టార్ ఆఫీసర్లకు సూచించారు. కార్యాలయంలో శనివారం సెక్టార్ ఆఫీసర్లకు ఎన్నికల విధులపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ అధికారులు మెటీరియల్, ఈవీఎం బాక్సులు, జాగ్రత్తగా భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్దకు తరలించడానికి తీసుకోనే జాగ్రత్తల గురించి వివరించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఏ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సెక్టార్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-ముండ్లమూరు : పేదల ఆపద్బాంధవుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని మండల సీనియర్ నాయకులు, మాజీ రెవెన్యూ అధికారి చాగంరెడ్డి కొండారెడ్డి అన్నారు. మండలంలోని మారెళ్ళ, గంగన్న పాలెం గ్రామాలలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలన్నారు. కుల,మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గోపన బోయిన వెంకటేశ్వర్లు, చాగంరెడ్డి కృష్ణ చైతన్య రెడ్డి, గోపన బోయిన శ్రీనివాసరావు, కార్తికేయ కన్స్ట్రక్షన్ అధినేత కుంచాల నాగరాజు, దిరిశాల రాజారెడ్డి, సుంకర శివలింగారెడ్డి, మైల బ్రహ్మం, నల్లబోతుల వీరాంజనేయులు, చొప్పరపు శ్రీను, పూసపాటి కోటేశ్వరరావు, సుంకర భాస్కర్ రెడ్డి, సుంకర వెంకటేశ్వర రెడ్డి, సుంకర అంజిరెడ్డి, సుంకర బ్రహ్మానంద రెడ్డి,ఓగులూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టర్నింగ్ -18పై అవగాహన




విశాలాంధ్ర-కనిగిరి : టర్నింగ్ -18 కార్యక్రమం ప్రచారంలో భాగంగా మే13వ తారీకున జరిగే ప్రజాస్వామ్య పండుగలో యువతను పాల్గొనే విధంగా చేయటానికి ఎన్నికల కమిషన్ శనివారం పాతూరు సచివాలయం పరిధిలో స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి బి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల యొక్క ప్రాముఖ్యతను మరియు యువకుల పాత్రపై అవగాహన కలిగించారు. తొలిసారి ఓటు వేయబోయే నవతరంతో పాటు యువకులకు అవగాహన పెంపు కొరకు "టర్నింగ్ 18" పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని అన్నారు. మొదటిసారి ఓటు వేయడం అనేది ప్రతి యువతకు ఒక కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. అనంతరం ఓటు హక్కును వినియోగించుకుంటామ ని యువకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బి.ఎల్.ఓ లు,వీఆర్వో ప్రసాద్ రెడ్డి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ పారా లీగల్ వాలంటీర్ మంద్రు రమేష్ బాబు యువకులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి: స్వరూపరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలని, ఎన్నికల్లో నిలబడిన రాజకీయ పార్టీలు అందుకు తగిన ప్రణాళిక ప్రకటించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి అన్నారు. శనివారం గిద్దలూరులోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో జె.వి.వి- పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ జరిగింది. జెవివి గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు జె.వి.వి. పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరించారు. అనంతరం స్వరూపరెడ్డి మాట్లాడుతూ ఈ సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలను దేశం కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం,ప్రజల పక్షాన పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలని, ప్రభుత్వ వ్యవహారాలను మతం నుంచి వేరు చేయాలని, సైన్సును,శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించే విధంగా రాబోయే ప్రభుత్వాలు ఉండాలని అన్నారు. జెవివి గిద్దలూరుడివిజన్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన విద్యా విధానం (ఎన్.ఈ.పి) ఉపసంహరించుకోవాలని, విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ నుంచి కేటాయించాలని మేనిఫెస్టో డిమాండ్ చేస్తుందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు బి.ఆదినారాయణ మాట్లాడుతూ ఆహార హక్కుతో పాటుగా ఆరోగ్యము విద్య, ఉపాధి, సామాజిక రక్షణ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలను అమలు చేసేందుకు తమ కార్యాచరణ పథకాలను ప్రకటించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలు ఉపసంహరించుకోవాలని శాస్త్ర-సాంకేతిక రంగాలలో దేశీయ పరిశోధనలకు జిడిపిలో కనీసం రెండు శాతానికి ప్రభుత్వ కేటాయింపులు పెంచాలని, ఈ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీరాములు, గర్రె శ్రీనివాసులు, వై. బాల గురువయ్య, శంకర్ రెడ్డి, ఎం. రామచంద్రారెడ్డి, ఈశ్వరయ్య, రామచంద్ర రావు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి జగన్: మల్లెల

విశాలాంధ్ర-ఒంగోలు: దళిత ద్రోహి వైఎస్ జగన్ అని మాలమహానాడు నాయకులు మల్లెల వెంకట్రావు ధ్వజమెత్తారు. స్థానిక ఎంసీపీ భవన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా దళితులకు రావాల్సిన సంక్షేమ పథకాలను జగన్ నిర్వీర్యం చేశారన్నారు. అంబేద్కర్ విదేశీవిద్య పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం, అంబేద్కర్ స్టడీ సర్కిల్, భూమి కొనుగోలు పథకం, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు, ఎస్సీలు పరిశ్రమల ఏర్పాటుకు ఇచ్చే సబ్సిడీ నిలుపు దల, కులాంతర వివాహాలకు ఇచ్చే ప్రోత్సహకాలు, భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకం రద్దు, తదితర పథకాలను రద్దు చేశారన్నారు. సింగంపల్లిలో మామిడి పండ్ల దొంగతనం నెపంతో దళిత యువకుడు బిక్కి శ్రీనును, స్థానిక నాయకులు చెట్టుకు ఉరివేసి చంపారన్నారు. ఇలా అనేక మంది దళితులను పొట్టన పెట్టుకున్న జగన్‌కు దళితులు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ముగిసిన ప్రచార పర్వం

విశాలాంధ్ర-ముండ్లమూరు : నిన్నటి వరకు ప్రచారాలతో హోరెత్తించిన పార్టీల ప్రచార పర్వానికి నేటితో ముగిసింది. గత నెలన్నర నుంచి వైసిపి, కాంగ్రెస్, టిడిపి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఒకవైపు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మరోవైపు ఇలా గ్యాప్ లేకుండా గ్రామాలలో పగలు, రాత్రులు హోరెత్తించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. తమ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ కరపత్రాలు, మైకుల ద్వారా అనౌన్స్‌మెంట్లు, చేశారు. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరగనుంది. 11వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది.

## 35 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తర్లు పాడు : ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, పార్టీ నాయకులు వెన్నా పోలిరెడ్డిల సమక్షంలో శనివారం మండలంలోని గంగపల్లె గ్రామంలో 35 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు సాదరంగా ఆహ్వానించారు.

## వైసీపీతోనే సంక్షేమం సాధ్యం : కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో పేదల ఆర్థికాభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరి బాబురావు కోరారు. కదిరి బాబురావు క్యాంపు కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ ఎన్నికలు పేదల భవిష్యత్‌కు సంభందించనవని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లను బూతుల వద్దకు తీసుకొచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించేలా కార్యకర్తలు పాటుపడాలని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలు నిలిచి పోతాయని చెప్పారు. సంక్షేమ పథకాలు నిలిచిపోతే పేదలకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో వైసీపీని ఆదరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, గొను చంద్రశేఖర్‌రెడ్డి, డి మాలకొండయ్య, నేదురపల్లి రాజారత్నం, బలభద్ర ప్రభాకర్, కొట్టే వెంకట నారాయణ, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథులకు అండగా నిలవండి : దామచర్ల

విశాలాంధ్ర-టంగుటూరు : అనునిత్యం ప్రజల బాగోగులను, వారి సాధక బాధలకు అండగా నిలుస్తున్న సంక్షేమ సారథులు జనసేన బిజెపి కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దామచర్ల సత్య పిలుపునిచ్చారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పాలనవల్ల రాష్ట్ర యువత చెడు మార్గంలో వెళ్తున్నారని సత్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డ 60 రోజుల్లోనే చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీ విడుదల చేసి నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ శాఖల్లో అవకాశం కల్పిస్తారని సత్య అన్నారు. అదేవిధంగా జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ప్రోత్సహించి యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పించడం తోపాటు జిల్లాలో ఫార్మా హబ్ గా మార్చి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుడతాం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తాయని సత్య భరోసా ఇచ్చారు. కొండపి నియోజకవర్గం ప్రజలకు జీవనాడి అయినా సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు శాశ్వతంగా తాగు సాగు నీటి సమస్యకు పరిష్కారం చూపిస్తామని సత్య తెలిపారు. కొండపి నియోజకవర్గ అభివృద్ధికి దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని సత్య అన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయడంతో పాటు, అన్ని గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి పారిశుధ్యానికి పెద్దపెట్ట వేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 32 రహదారులకు అనుమతులు వస్తే వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 32 గ్రామాలకు రోడ్ల నిర్మాణ పూర్తి చేస్తామన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు, రైతాంగానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ, మహిళలు యువత ఆర్థిక ఎదుగుదలకు రెండో ప్రాధాన్యత తోటి వరసగా అన్ని వర్గాలను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, దానికి దామచర్ల సత్య ఎల్లప్పుడూ అండగా నిరుస్తారని అన్నారు. గత 50 రోజులుగా కూటమి అభ్యర్థులకు ప్రచారంలో అండగా నిలిచిన టిడిపి జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మే 13 అనగా సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్య కొండపి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

## శ్రీవారిని దర్శించుకున్న నడ్డా,ఏలూరి

విశాలాంధ్ర–మార్కాపురం : ఎన్నికల ప్రచారం లో భాగంగా చివరి రోజైన శని వారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తిరుపతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి సహా పలువురు బిజెపి కీలక నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని శ్రీవారిని ప్రార్ధించి నట్టు చెప్పారు. నరేంద్ర మోదీ మూడో సారి ప్రధాని అవుతారని జోశ్యం చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా తమ హక్కుని సద్వినియోగం చేసుకోవాల న్నారు. కాగా నడ్డా వెంట.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ. అరుణ్ సింగ్ , విష్ణువర్ధన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, కోల ఆనంద్, డాక్టర్ ఏలూరి ఉన్నారు.

## మండలంలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర–గిద్దలూరు : మండలంలో వైసీపీకి షాక్ తగిలింది. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో ముండ్లపాడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు ఆరవీటి శ్రీను (జీలకర శీను) గ్రామంలోని 150 కుటుంబాలతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర–మార్కాపురం : ఈ నెల 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసినట్లు మార్కాపురం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి మరియు సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పాత్రికేయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకో వాలని సూచించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల సమయం వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. వేసవి తాపానికి గురికాకుండా ఉండేందుకు ముఖ్యంగా వృద్దులు పోలింగ్ సమయం ప్రారంభ దశలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓటర్లు పోలింగ్‌కు వెళ్ళే సమయంలో త్రాగునీరు వెంట తీసుకొని రావాలని కోరారు. ఓటు వినియోగించుకొను కేంద్రాలలో ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, వాటర్, ఓఆర్ఎస్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నియోజక వర్గంలో ఉన్న సమస్యాత్మక గ్రామాలలో ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు మరియు పోలీస్ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ అధికారులకు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తారని, మార్కాపురం రిటర్నింగ్ అధికారి మరియు సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జావీద్ అన్వర్ ప్రచారం

విశాలాంధ్ర–మార్కాపురం : చివరిరోజైన శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావీద్ అన్వర్ పట్టణంలోని భగత్‌సింగ్, అరుణో దయ కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జావీద్ అన్వర్ మాట్లాడుతూ పేద వర్గాల సమస్యలు పరిష్కారం కావాలంటే రాష్ట్రంలో, దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం మినహా మరో గత్యంతరం లేదని అన్నారు. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టంలోని అన్ని హామీలను నెరవేర్చే శక్తి ఇండియా కూటమికి మాత్రమే ఉందని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం 50 సంవత్సరాల పాటు వెనక్కు వెళ్లిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర వస్తువులు, ఇసుక, ఇటుక, ఉక్కు తదితర ధరలు గణనీయంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు అన్ని రకాల పన్నులను కూడా గణనీయంగా పెంచి పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజలపై ఈ ప్రభుత్వం అనేక భారాలు మోపిందని, విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ అసమర్ధ పాలన వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు నేడు మార్పును కోరుకుంటున్నాడని ఆ మార్పు ఇండియా కూటమి అన్నారు. మోడి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కల్గించే విధంగా కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని ఎన్డీఏ కూటమి విశ్వప్రయత్నం చేస్తుందని కావున వీటిని త్రిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ఈదా సుధాకర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్వర్ ఓటర్లను కోరారు. సీపీఎం కార్యదర్శి డి సోమయ్య, సీపీఐ నాయకులు ఎస్‌కె కాశిం తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు వైసీపీ అగ్రతాంబూలం

విశాలాంధ్ర–మార్కాపురం : సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ రాష్ట్రంలో ఘన విజయం సాధించనుందని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎం. షంషీర్ ఆలీ బేగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన శనివారం వైసిపి నాయకులు డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాష, ఎస్ కె నజీర్ అహ్మద్‌లతో కలసి తన గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి పాలనలో మైనారిటీలకు అగ్ర తాంబూలం ఇచ్చారని అన్నారు. అందులో భాగంగా నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అట్టడుగు వర్గాలకు, అందులో ముఖ్యంగా మైనారిటీలకు 13 కార్పొరేషన్ చైర్మన్లు, అలాగే నాలుగు ఎమ్మెల్సీ, ఈనెల 13వ తేదీ జరగబోవు ఎన్నికల్లో 7 ఎమ్మెల్యే ఎమ్మెల్యేల టికెట్లను మైనారిటీలకు కేటాయించారని అన్నారు. మార్కాపురం పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న షాదీ ఖానాకు రెండు కోట్ల రూపాయల నిధులను కేటాయించి చేపట్టిన ఘనత ఎమ్మెల్యేలు కేపీ నాగార్జున రెడ్డి అన్నా రాంబాబు లకే దక్కిందని అన్నారు. 500 కోట్ల రూపాయల నిధులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసి జాతికి అంకితం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు , ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డి లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పఠాన్ అమీరుల్లా ఖాన్, ఎం. ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యువత ఉపాధికి సహకరిస్తాం

విశాలాంధ్ర–ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధి, వైద్యం, రంగాలలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఎన్ఆర్ఐ టిడిపి ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఒంగోలులోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అనేకమంది ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి ఉన్నత విద్యావంతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష ఉద్యోగాలను విదేశాల్లో కల్పించే ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి యువతకి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని వారు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. మే 13 వ తారీకున జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థుల కు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఎన్నారై ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్ఆర్ఐ టిడిపి ఖతార్ అధ్యక్షుడు గొట్టిపాటి రమణ, జనరల్ సెక్రటరీ పొనుగుమాటి రవి కుమార్, సమన్వయ కార్యదర్శి దాసరి రమేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర–కనిగిరి : కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ కనిగిరిలో శనివారం పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఏఎంసి ప్రాంగణంలో ఈ.వి.ఎం.లు, ఇతర ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కోసం చేస్తున్న ఏర్పాట్లు పరిశీలించి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్‌కు తగు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే క్రమంలో పక్క ప్రణాళికను వివరించిన రిటర్నింగ్ ఆఫీసర్ జాన్ ఇర్విన్ వివరించారు. సీటింగ్, బ్యారికేడింగ్, వీడియోగ్రఫీ, వెహికల్ మేనేజ్మెంట్, సిబ్బందికి భోజనాలు తదితర విషయాలలో పలు సూచనలు కలెక్టర్ చేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన అంశాలను అమలు చేయాలని స్పష్టం చేశారు.

## దద్దాల కుమార్తెల ప్రచారం

విశాలాంధ్ర–పామూరు : మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి, వేయించి గెలిపిస్తే మరో సారి జగన్ మావయ్యను ముఖ్యమంత్రిగా చేసుకుందాం అని వైసిపి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కుమార్తెలు సాయిప్రణవి, నిషితలు ఓటర్స్‌ను అభ్యర్థించారు. శనివారం మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మా డాడీ దద్దాల నారాయణ యాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా, అలాగే అంకుల్ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

## దద్దాలను గెలిపించాలని విస్తృత ప్రచారం

విశాలాంధ్ర–సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలపించాలని శనివారం అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పంచాయితీలో ఇంటింటికి తిరిగి గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. వైసీపీ నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

## ముత్తుముల తనయుడు ప్రచారం

విశాలాంధ్ర–గిద్దలూరు : మండలంలోని కంచిపల్లె గ్రామంలో గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం కంచిపల్లె, ఎస్సీ కాలనీలలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీకి అండగా నిలవండి

**- ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లు**

విశాలాంధ్ర - చీరాల : సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలన్న,చీరాల నియోజకవర్గం ప్రశాంతంగా అభివృద్ధి పథంలో నడవాలన్న వైఎస్ఆర్సీపీకి ఓటు వేయాలని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్,ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లు అన్నారు.శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు సందర్భంగా నియోజకవర్గం లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ అభ్యర్థులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ఇంటి వద్దకే అందేలా చర్యలు తీసుకున్నారన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.సంక్షేమ పథకాలను లబ్ధిదారుని ఖాతాలో జమ అయ్యేలా చేసి పరిపాలనలో పారదర్శకత తీసుకొచ్చారని అవినీతి లేని పాలన అందించారన్నారు.సంక్షేమ పథకాలు

మళ్లీ అందాలన్న చీరాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రజలందరూ వారి అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో కూటమి అంటే టీడీపీ జనసేన బీజేపీ అయితే చీరాలలో మాత్రం కాంగ్రెస్ కూడా జతకట్టిందన్నారు.చీరాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,పరిపాలనలో మార్పులు తెచ్చిన జగనన్నకు చీరాలలో వైఎస్ ఆర్సీపీని గెలిపించి బహుమతిగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు,దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బిట్రా శ్రీనివాసరావు,దామర్ల శ్రీకృష్ణ,గోలి ఆనంద రావు,పాలపర్తి నాగేశ్వరరావు, గుద్దంటి సుధాకర్, డిఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ అధినేత దామర్ల శివయ్య, బాల హ్యాండ్లూమ్స్ అధినేత బాల,ముట్టే ఆదిశేషులు,దేవరపల్లి కుమార్ బాబు, బిట్రా కోటేశ్వర రావు,పడవల వెంకటేశ్వర్లు,దేవరపల్లి రమేష్,పట్టాన్ బాజి,అవ్వారు నాగేశ్వరరావు,ఏటి బాలాజీ, మెరవ రమణయ్య,గట్టు రామ్మోహన్‌రావు, జంజనం వేణు,రామనాధం కేశవ,దావూద్ వల్లి, గొర్ల వెంకట్రావు, గుమ్మ నాగమల్లి, ఆకురాతి అది, వింజమూరి శ్రీను,గుర్రం సబ్బు,కాకుమాను రవి,గోలి శ్రీనివాసరావు,కొమ్మనబోయిన గవాస్కర్,జొన్నాదుల శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పామూరు : వెనుకబడి ఉన్న కనిగిరి ని అన్ని విధాల అభివృద్ధి చేయుటకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్న ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిలను గెలిపించాలని ఉగ్ర నరసింహ రెడ్డి కుమార్తె ఊహ శ్రీ, కుమారుడు జయసింహారెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండలంలోని పడమర కట్టు కింద పల్లి పంచాయితీ లో మండల టిడిపి నాయకులు, యువ పారిశ్రామికవేత్త యాదవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఊహ శ్రీ, జయసింహారెడ్డిలు మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను ఉగ్ర నరసింహారెడ్డి సిద్ధం చేసుకున్నారని, గెలిపిస్తే సాగునీరు తాగునీరు తో పాటు యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పనకు ట్రిబుల్ ఐటీ, నిమ్జ్, రైల్వే లైన్ ఏర్పాటుకు కృషితో పాటు స్థానిక సమస్యలపై దృష్టి సారించి జరుగుతుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో మా నాన ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# ఓటుతో వైసీపీ విముక్తాంధ్రాని సాధిద్దాం

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

విశాలాంధ్ర - మార్టూరు : ఓటుతో వైసీపీ విముక్తాంధ్రాని సాధిద్దామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.మండలంలోని ఇసుక దర్శి ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రజా కూటమి పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి తన నియోజకవర్గ ఓటర్ల ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలోని ప్రజల స్పందనని చూస్తే ఎప్పుడెప్పుడు ఎన్నికల తేదీ వస్తుందా ఓటు వేసి ఎంత తొందరగా ఈ అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని వదిలించు కుందామా అని ఓటర్లలో ఉత్సాహాన్ని చూస్తే అనిపిస్తుందన్నారు.పర్చూరు నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ ఓటుతో అవినీతి అహంకార వైకాపాను తరిమికొట్టాలని కోరారు.గత ఐదు సంవత్సరాలలో ఈ వైసీపీ ప్రభుత్వం మన బ్రతుకుల్ని బీదువారిచ్చిందని ఇలాంటి ప్రభుత్వాన్ని త్వరగా ఇంటికి పంపించాలని ఆత్రుతతో ప్రజ లందరూ ఉన్నారని తెలిపారు. ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు హక్కుతో వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్‌ని సాధించాలని కోరారు. ఓటర్లను అవతలవారు ప్రలోభాలకు గురి చేస్తారని భయ పెడతాన్నారు.అట్టి ప్రలోభాలకు గురికావద్దని ఓటర్లందరినీ కోరారు.ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లుకు పోలింగ్ బూత్ల వద్ద ఎండ తీవ్రత కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. పర్చూరు నియోజకవర్గంలోని ఓటర్లందరూ బిజెపి, జనసేన,తెదేపా ప్రజా కూటమి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను,అలాగే బాపట్ల పార్లమెంటు అభ్యర్థి అయిన కృష్ణ ప్రసాద్‌కు సైకిలు గుర్తుపై ఓటు వేసి ప్రజా కూటమిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓటుతో వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకండి

**- టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ పిలుపు**

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలో గడిచిన ఐదేళ్లలో ఎమ్మెల్యే కోన రఘుపతి అడ్డు అదుపు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ బెదిరింపు దౌర్జన్యాలతో నియంతల వ్యవహరించారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశ నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పిలుపు నిచ్చారు. వేగేశన ఇంటి వద్ద శనివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మానికి ఆ ధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు కోన రఘుపతిని ఓటుతో ఓడించి స్వస్తి చెబుదామన్నారు.మాజీ ఎమ్మెల్సీ,బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి ఎక్కువ పోలింగ్ శాతం నమోదు కావాలని,ప్రజలందరూ బాధ్యతగా ఓటెయ్యాలని కోరారు.ప్రచారంలో పాల్గొని నరేంద్ర వర్మ రాజు విజయానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతూ ఇదే స్పూర్తితో మే13 జరిగే పోలింగ్‌లో చివరి ఓటు పోల్ అయ్యే ఆఖరి క్షణం వరకూ ప్రతొక కార్యకర్త,టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పని చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. గత అయిదేళ్ల వైసీపీ అరాచక పాలనలో జరిగిన అన్యాయాలను గుర్తుచుకుని, కోన రఘుపతిని ఓడించాలని కోరారు.శుక్రవారం జరిగిన ర్యాలీలో మూడు పార్టీల నాయకుల కష్టాన్ని ప్రజలు పూర్తిగా సహృదయంతో తీసుకున్నారన్నారు.వైసీపీ పాలనలో బాపట్ల ప్రజలు అయిదేళ్ళ నరకం చూశారని, ఇలాంటి పరిస్థితుల నుంచి పూర్తిగా బయటపడాలంటే సైకిల్ గుర్తుకి ఓటేసి,ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్రవర్మరాజుని,ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రచార పర్వం విజయవంతంగా పూర్తి కావడానికి కారకులైన టీడీపీ,బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంకీర్ణ ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ విధానానికి వ్యతిరేకమని,ఈ విధానాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తులను సంరక్షించే అన్ని బాధ్యతలను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రజలకు హామీ ఇచ్చారు.సైకిల్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ రాజు అనే తనను ఎమ్మెల్యేగానూ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని ఎంపీగా గెలిపించాలని వేగశన ప్రజలను మరోసారి అభ్యర్థించారు.

## టీడీపీని గెలిపించండి

**- హీరో నిఖిల్ సిద్ధార్థ్**

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని హీరో నిఖిల్ సిద్ధార్థ్,యువ నాయకులు ఎం. గౌరీ అమర్‌నాథ్‌లు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 13వ తేదీన జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకి ఓటు వేసి చీరాల తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యని గెలిపించాలని ప్రజలను కోరారు.మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని 22 బూత్‌ల కార్యకర్తలు కురు కోటయ్య కమ్యూనిటీ హాల్ నుండి బయలుదేరి హైస్కూల్ మీదుగా మార్కెట్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి,చీరాల నియోజకవర్గ అభివృద్ధికి రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా మద్దులూరి మాల కొండయ్యను,ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.భారీ జనసందోహం మధ్య జరిగిన ఈ ర్యాలీలో నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు,గుద్దంటి చంద్రమౌళి,అవ్వారు సాంబయ్య,సయ్యద్ ముతహర్,తెదేపా,భాజపా,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందిపై ర్యాండమైజేషన్ నిర్వహణ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు సూక్ష్మ పరిశీలకులు,ప్రిసైడింగ్ అధికారులు,ఏపీవోలు,ఓపిఒలను నియమించే ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్,ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ర్యాండమైజేషన్ నిర్వహించారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆన్‌లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేపట్టారు.జిల్లాలోని 1,510 పోలింగ్ కేంద్రాలకు 120 శాతం పోలింగ్ సిబ్బందిని నియమించే ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ప్రారంభించారు.12వ తేదీన సంబంధిత పోలింగ్ సిబ్బందికి నియామక పత్రాలను డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు,ఎన్.ఐ.సి అధికారి సాగర్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని వింజనంపాడు గ్రామానికి చెందిన 13 కుటుంబాలు వైసీపీ నుంచి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీలో చేరారు.వారికి ఏలూరి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రం అప్పులు కుప్పుగా మారిందని రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాదినేని రంగారావు,కోడూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైన్సులు, బార్లు మూడు రోజులపాటు మూసివేత : కలెక్టర్

**విశాలాంధ్ర-నరసరావుపేట:** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బార్లు, వైన్సులను సీజ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివ శంకర్ ప్రకటించారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సీజ్ చేసామని, తిరిగి 13న సోమవారం సాయంత్రం ఏడు గంటల తరువాత సీల్ తీస్తామని అన్నారు. అక్రమ మద్యం నిలువలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**విశాలాంధ్ర-ఈపూరు:** ఒక యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండలంలోని శ్రీనగర్ గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామ సమీపాన ఉన్న కోళ్ల ఫారం వద్ద ట్రాన్స్ ఫారం కు ఫీజులు వేస్తుండగా గ్రామానికి చెందిన వేమ పరమేశ్వర రెడ్డి (26) విద్యుత్ షాక్ తగిలి అక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇరువురు సంతానం కలరు. ఘటనా స్థలానికి ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలింగ్ సామగ్రి పంపిణీ

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** ఈ నెల 13 జరగనున్న పోలింగ్‌కు గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని 255 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏసి కాలేజిలో ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆదివారమ ఉదయం 7 గంటల నుండే పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శనివారం ఏసి కాలేజిలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

## మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు

**విశాలాంధ్ర-నరసరావుపేట:** పోలింగ్ స్టేషన్‌లలోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి అన్నారు. జిల్లాలో సాంకేతిక సమస్యల వలన గాని, ఎటువంటి అల్లర్లు, గొడవలు వలన గాని రీ-పోలింగ్ ప్రక్రియ జరగకుండా చూడడమే ముఖ్య కర్తవ్యమని ఆయన అన్నారు. జిల్లాలో 1929 పోలింగ్ స్టేషన్లో 557 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని సదరు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో జాగ్రత్తగా విధులు నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాకు 18 కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు సెక్టార్ అధికారుల ఫోన్ నెంబర్లు, క్విక్ రెస్పాన్స్ టీముల ఫోన్ నెంబర్లు, అవసరమైన వారి ఫోన్ నెంబర్ లు అందుబాటులో ఉండాలన్నారు. పోలింగ్ ఆఫీసర్ ఐదు గంటల యాభై ఐదు నిమిషాలకు పోలింగ్ కేంద్రం బయటకు వచ్చి గేటు వద్ద 6:00కు గేట్లు మూసివేయబడతాయని ప్రకటన చేయవలసిన అవసరం ఉందని గేట్లు మూసివేసే ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని ఆయన సూచించారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర-తాడికొండ:** గత 45 రోజులుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెరపడింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు. గత నెల 19 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. పదిమంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. నాటి నుండి నేటి వరకు అభ్యర్థులు తమ శక్తి వంచన లేకుండా ప్రచారాన్ని చేశారు. మైకుల ప్రచారం హోరెత్తింది.

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి : కమిషనర్

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13 జరగనున్న పోలింగ్‌కు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు పోలింగ్ రోజుని సెలవు రోజులా కాకుండా ఓటు వేయడానికి ప్రత్యేక రోజుగా పరిగణించి తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ఏ సమస్య లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేశామని, వికలాంగుల కోసం ర్యాంప్‌లు కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. బిఎల్‌ఓల ద్వారా ఓటర్ల స్లిప్ లు పంపిణీ చేయడం జరిగిందని, పోలింగ్ రోజు ఓటరు గుర్తింపు కార్డ్ (ఎపిక్ కార్డ్) తీసురావాలని, ఓటర్ గుర్తింపు కార్డ్ లేకుంటే గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి పోలింగ్ అధికారులకు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర - పెదపారుపూడి :** తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఎన్నికల ప్రచారం మండలంలోని యలమర్రు గ్రామంతో ముగిసిందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. సూరపనేని వెంకట సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకట రత్న ప్రసాద్ (పాపాయి), కొడాలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమిని ఓడించండి: చెన్నయ్య

### -మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య

**విశాలాంధ్ర-ఒంగోలు:** సోమవారం రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య అన్నారు. ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం బిజెపికి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు 1997లో ఏబిసిడి వర్గీకరణ చేస్తాను అంటే అప్పటి మాల మహానాడు అధ్యక్షులు పివి రావు హైదరాబాదులో రాష్ట్రంలోని మాలలందర్నీ ఏకం చేసి ధర్నాకు వెళితే గుర్రాలతో తొక్కించి ముగ్గురు దళితుల ప్రాణాలు తీశారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడికి గాయాలయ్యాయి దాని కారణంగానే అప్పుడు జరిగిన ఎన్నికల్లో చంద్రబాబును ఓడించి బుద్ధి చెప్పాం ఇప్పుడు మళ్లీ చంద్రబాబు వర్గీకరణ విషయాన్ని తెరపైకి తేవడం వెనక ఓట్లు దండుకోవడం కోసం రిజర్వేషన్ రద్దు చేస్తానన్న బిజెపిని తోడు తెచ్చుకొని అధికారం కోసం రాజ్యాంగాన్ని మారుస్తామన్న వారితో కలవడం సిగ్గుచేటు అనే ఎద్దేవా చేశారు. ఈమధ్య జరిగిన మణిపూర్ ఘటనను మరువకముందే మన రాష్ట్రంలో కులం కుంపటి పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బిజెపిని తెలుగుదేశం పార్టీని ఓడించాలని రాష్ట్రంలో ఉన్న మాలలకు పిలుపునిచ్చారు. బిజెపి తెలుగుదేశం పార్టీలు గనుక వస్తే మన రాష్ట్రం కూడా మరో మణిపూర్ అవుతుందని గుర్తు చేశారు. అంతేకాకుండా కారంచేడు. చుండూరు ఘటనలో దళితుల ప్రాణాలు తీసి, దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని మాట్లాడిన చంద్రబాబుకు మా దళిత నాయకులు సపోర్ట్ చేయడం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు ఈ సందర్భంగా ఆ నాయకులకు ఒకే ఒక సూటి ప్రశ్న దళితులకు ఎన్నో అన్యాయాలు చేసినటువంటి తెలుగుదేశం. బిజెపికి అండగా నిలవడం వెనక మీ ఆంతర్యం ఏమిటి అని నిలదీశారు. అంతేకాకుండా గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట వలన 32 మంది చనిపోయారు. కందుకూరు సభలో కొందరు ప్రాణాలు విడిచారు ఈ ఘటనలు మీకు గుర్తుకు రాలేదా . ప్రకాశం జిల్లా లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని మిగిలిన ఎమ్మెల్యేలను భారీ మెజారిటీతో గెలిపించడం కోసం మాల మహానాడు తరఫున అందరు కలిసి మన ఓట్లు వేసి గెలిపించుకుందామని తెలియజేశారు.

## తాగునీటి సమస్య పరిష్కరించని జీవీ,మక్కెన

### - బొల్లా బ్రహ్మనాయుడు

**విశాలాంధ్ర-వినుకొండ:** ఈ ఐదేళ్లలో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించడంతో పాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశామని, నిలిచిపోయిన పనులను పూర్తి చేసేందుకు ఈనెల 13న, జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ఫ్యాను గుర్తుకు ఓటేసి అలాగే పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. శనివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం వరకు జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రజలు ఎంతో ఆదరించారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, ప్రజలు మక్కువ పెంచుకున్నారని బొల్లా అన్నారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా చేసిన జీవి ఆంజనేయులు అంతకుముందు ఎమ్మెల్యేగా చేసిన మక్కెన మల్లికార్జునరావు పట్టణంలో కనీసం త్రాగునీటి సమస్య పరిష్కరించలేకపోయారన్నారు. అలాగే మంచినీటి చెరువులను చేపల చెరువులుగా వాడుతున్న క్రమంలో తాను అడ్డగించినందుకు మక్కెన టీడీపీలో చేరి, నేడు నోటికి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడు తున్నాడని బొల్లా అన్నారు. 13న పోలింగ్ రోజు టీడీపీ వారు అరాచకాలు సృష్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, వీటన్నింటిపై పోలీసు ఉన్నతాధికారులకు. ఎలక్షన్ కమిషన్‌కు తాము తెలియపరచనున్నట్లు పోలింగ్ రోజు వినుకొండకు అదనపు పోలీసు బలగాలను పంపాలని తాము కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ సీనియర్ న్యాయవాది, ఎం ఎన్. ప్రసాద్, జెడ్పీటీసీ స్వేనోం పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### కేవీవీ ప్రసాద్,రామకృష్ణలు

**విశాలాంధ్ర-అమరావతి:** నియంత పాలన నుండి ప్రజా పాలనలోకి అడుగు పెట్టాలంటే కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరపట్నం రామకృష్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అమరావతిలోని వివిధ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరిశ్రమలను తాకట్టు పెట్టి కార్మికులను బానిస సమాజం వైపుకు నడిపిస్తున్న ప్రస్తుత పాలిస్తున్న పాలక వ్యవస్థను గద్దె దింపి ప్రజా హక్కుల కాపాడే ప్రజాస్వామిక పాలన రావాలి అంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువతకు, మహిళలకు తెలియజేశారు. గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్‌ను కంకి కొడవలి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి ఆయా ప్రాంత పరిధిలో ఉన్న శాసనసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గుర్తు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి మంచి పరిపాలన అందించేందుకు ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగాల, జొన్నాల విజయాన్ని కాంక్షిస్తూ బైక్ ర్యాలీ

**విశాలాంధ్ర-తాడేపల్లి:** ఇండియా కూటమి బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ శాసనసభ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సీపీఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం తాడేపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందు గా ఉండవల్లి సెంటర్‌లో ప్రారంభమైన ర్యాలీ ఉండ వల్లి, తాడేపల్లి, కుంచనపల్లి, వడ్డేశ్వరం, కొలనుకొండ, ఆత్మకూరు, మంగళగిరి, చినకాకాని, కాజా వరకు కొనసా గింది. ఈ సందర్భంగా అభ్యర్థి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ నారా లోకేష్ స్థానికుడు కాదని, 2014 లోని ఆయన నిజస్వరూపం బయటపడిందని, రెండు మంత్రి పదవులు అనుభవించి, మంగళగిరికి చేసింది శూన్య మన్నారు. 25 వేల మంది పట్టాల కోసం అలమటిస్తుంటే ఒక్క పట్టా కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. మెగా కార్పొరేషన్ పేరిట ఇంటి పన్నుల భారం, విపరీతంగా పెంచేసి, చెత్త పన్ను వేసి ప్రజలను ఇబ్బంది పెట్టిన వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల సమస్యలు, స్వర్ణకారుల సమస్యలు డ్రైనేజీ మంచి నీటి సమస్యలు పరిష్కరించాలన్నా, మంగళగిరి అభివృద్ధి పథంలో ముందుకు పోవాలన్నా ఎమ్మెల్యేగా నాకు సుత్తి, కొడవలి, నక్షత్రం, గుర్తుపై, గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాలఅజయ్‌కుమార్‌కి కంకి, కొడవలి, గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీపీఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీపీఎం నాయకులు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, బూరగ వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనపు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త జడ్-సీరీస్ ఇంజన్ తో మారుతి సుజుకీ

**విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట :** ఉత్సాహవంతమైన యువత కోసం రూపొందించబడిన ఎపిక్ న్యూ స్విఫ్ట్ కొత్త ప్రమాణాలను సృష్టించి, తమ పూర్వీకుల వలే తమ గౌరవప్రదమైన వారసత్వంపై సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ గొప్ప సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ హిసాషి టకేయుచ మాట్లాడుతూ 2005లో ఇది ప్రారంభమైన నాటి నుండి, స్విఫ్ట్ బ్రాండ్ ఇండియన్ ఆటోమోటివ్ దృశ్యంలో శ్రేష్టతకు చిహ్నంగా నిలిచిందన్నారు. ప్రీమియం హ్యాచ్ బాక్ విభాగంలో మార్పుకు మార్గదర్శకంగా నిలిచిన రియు లక్షలాది కస్టమర్స్ హృదయాలను దోచుకుందన్నారు. పార్థ బెనర్జీ (సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్కెటింగ్ అండ్ సేల్స్ మారుతి సుజుకి ) మాట్లాడుతూ భారతదేశంలో 29 లక్షలకు పైగా కస్టమర్స్ తో, స్విఫ్ట్ బ్రాండ్ పేరు కస్టమర్స్ హృదయంలో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుందన్నారు.

ఎపిక్ న్యూ స్విఫ్ట్ పరిచయంతో, మేము ఆరు ఎయిర్ బ్యాగ్స్, అన్ని సీట్స్ కోసం 3 పాయింట్ సీట్ బెల్ట్స్, ఈఎస్ పీ మరియు ఈబీడీతో ఏబీఎస్, హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్స్ సమూహంతో, కొత్త స్విఫ్ట్ వాహనంలో ఉన్న వారి భద్రతను నిరంతరంగా పెంపొందించడానికి మా నిబద్ధతను అంచనా వేస్తోందన్నారు.

# జంగాల అజయ్ కుమార్‌ని గెలిపించాలని విస్తృత ప్రచారం

సీపీఐ రాష్ట్ర నాయకులు కేవీవీ ప్రసాద్

**విశాలాంధ్ర-ఫిరంగిపురం:** ఇండియా కూటమి గుంటూరు ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ని గెలిపించాలని కోరుతూ శనివారం ఫిరంగిపురంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కేవీవీ ప్రసాద్, తాడికొండ ఏరియా కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, వెంకట రెడ్డి, సీపీఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి మస్తాన్‌వలి, ఎస్‌ఎమ్ భాషా, సీపీఎం నాయకులు అంకమ్మరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జంగాల అజయ్‌కు మద్దతుగా ప్రచారం

**విశాలాంధ్ర-పొన్నూరు:** బాపట్ల పార్లమెంటు పరిధిలో ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జంగాల విజయకుమార్ కుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పొన్నూరు రూరల్ మండలంలో మాచవరం, కొత్తపాలెం, ములుకుదురు గ్రామాలలో పొన్నూరు పట్టణంలో సుబ్బారాయుడు వీధి ఇస్లాం పేట, పచారి బజారు, బస్టాండ్ సెంటర్, ఐలాండ్ సెంటర్, బాపట్ల రోడ్డు, 16వ వార్డు, కూరగాయల మార్కెట్ తదితర కూడళ్ళలో సీపీఐ రాష్ట్ర నాయకులు, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బాపట్ల జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, గౌస్, నవీన్, తిరుపతయ్య, రమణమ్మ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జీవీ సతీమణి లీలావతి విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర-వినుకొండ:** కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అయిదే ళ్లలో రాష్ట్రంలోని ప్రతి మహిళకు కనీసం రూ. లక్షకు పైనే సాయం అందు తుందన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి అన్నారు. 1. 18ఏళ్లు నిండిన ప్రతిమహిళకు నెలకు ఇచ్చే రూ. 1500 సాయమే ఏడాదికి రూ. 18, అయి దేళ్లకు రూ. 90వేలు వస్తాయన్నారు ఆమె. మిగిలిన పథకాల ద్వారా అందే దీనికి అదనం అన్నారామె. పింఛను మొత్తాన్ని ఇప్పటికే రూ. 1000 పెంచిన చంద్రబాబు జులై-1 న ఏప్రిల్ మొదలు బకాయిలతో కలిపి రూ. 7వేలు ఇస్తారని అంతా గమనంలో పెట్టుకోవాలన్నారు. శనివారం వినుకొండ ఇందిరానగర్, శ్రీనివాస్ నగర్, తన భర్త జీవీ ఆంజనేయులుకు మద్దతుగా లీలావతి విస్తృత ప్రచారం నిర్వహించారు. కేవలం సంక్షేమ పథకాలే కాకుండా మన ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు వినుకొండను రక్షించుకోవాలంటే తెలుగు దేశం కూటమిని ఆదరించాలని, జీవీను, లావు శ్రీకృష్ణదేవరాయలును ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం జగన్‌ను రాజకీయాల నుంచి వెలివేయాలి : యరపతినేని

**విశాలాంధ్ర-పిడుగురాళ్ల:** తల్లి చెల్లి పై వ్యక్తిత్వం హరించే విధంగా సోషల్ మీడియాలో పోస్టింగ్స్ పెట్టించి వైశాచిక ఆనందాన్ని పొందినటువంటి కీచకుడు జగన్మోహన్‌రెడ్డి అని, ఇటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రి పదవి నుంచి, రాజకీయాల నుంచి, సమాజం నుంచి వెలివేయాలని ఎన్డీఏ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం కార్యాలయం నందు శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈసీ సస్పెండ్ చేసిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి క్రింది స్థాయి అధికారులకు ఫోన్ చేసి మరలా వచ్చేది వైసీపీ ప్రభుత్వం అని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయం అని చెబుతూ అన్ని విధాలుగా సహకరించాలని ఆదేశాలిస్తు న్నారని ఆరోపించారు. మే 13న జరగనున్న ఎన్నికలలో గురజాల నియోజకవర్గం నుంచి తనను, పార్లమెంటు అభ్యర్థిగా శ్రీకృష్ణదేవరాయలను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా నియోజకవర్గ ప్రజలకు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు.

# 'జంగాల'ను గెలిపించాలని విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర-గుంటూరు :** ఇండియా కూటమి గుంటూరు ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం సివిల్ సప్లై గోడౌన్ నుండి బస్టాండ్, పోత్తూరు వారి తోట, గుంటూరు వారి తోట, మీదగా కొత్తపేటలో సివిల్ సప్లై యూనియన్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, యూనియన్ జిల్లా కార్యదర్శి రావుల అంజిబాబు, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, డేవిడ్, ప్రభుదాసు, సురేష్, నాగరాజు, భాగ్యరావు, నాగేష్ పాల్గొన్నారు.

**కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో :** ఇండియా కూటమి కాంగ్రెస్, సీపీఎం, ఆమ్‌ఆద్మీ పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో శనివారం స్థానిక నగరంపాలెం దర్గా పరిసర ప్రాంతంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజి బాబు, సీపీఐ నగర కౌన్సిల్ సభ్యులు కోట్ల మరియ దాసు, ఏఐటీయూసీ నాయకులు లింగిశెట్టి శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి పాములు, వంకాయల పాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జంగాలను పార్లమెంటుకు, గోపాల్‌ను అసెంబ్లీకి పంపించాలి

**విశాలాంధ్ర-తెనాలి:** రేపు (13వ తేదీ) జరగబోవు ఎన్నికల్లో పార్లమెంటుకు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు కంకి-కొడవలి గుర్తుపైన, అసెంబ్లీకి సీపీఐ (యం.యల్) లిబరేషన్ అభ్యర్థి గోపాల్‌కు మూడు నక్షత్రాల జెండా గుర్తుపైన ఓటు ముద్రలు వేసి గెలిపించాలని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జరిగే అవినీతి అక్రమాలు ల్యాండ్, శాండ్ భూకబ్జాలు గత 5ఏళ్ళలో నరేంద్రమోడి కనిపించకపోవడం విచారకరమని ఆయన పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి హామీలు ఇవ్వక పోవడం శోచనీయమని తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు సమావేశాల్లో మాట్లాడారు. పట్టణంలో వార్డులలో అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఇంటింటికి కరపత్రాలను పంచారు. పట్టణంలో ప్రజలు నివశించే కూడలిలలో కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను వివరించారు. ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవాలంటే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఆటో వర్కర్స్, డాల్‌మిల్ వర్కర్స్, కమీషన్ మర్చంట్ ముఠా కార్మికుల ప్రాంతాలకు వెళ్ళి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్, జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పాశం వెంకటేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

**తెనాలి :** అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు 13వ తేదీ దగ్గరపడటంతో శనివారం పట్టణంలో నియోజకవర్గంలో పార్టీల వారు విస్తృత ప్రచారం గావించారు. ఎలక్షన్ కమీషన్ రూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు ప్రచార కార్యక్రమాన్ని అన్నిపార్టీల వారు నిలిపివేశారు. వివిధ పార్టీల వారు తమ అభ్యర్ధులను గెలిపించాలని గ్రూపులు గ్రూపులుగా ప్రచారం ఉధృతంగా కొనసాగించారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు సుడిగాలి పర్యటన చేశారు. గ్రామ, పట్టణ నాయకులు కార్యకర్తలు హడావిడిగా తమ అభ్యర్థులకు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్ళి ఓటర్లను తమ అభ్యర్థులకు ఓట్లు వేయవలసిందిగా అభ్యర్ధించారు. ఓటర్ల చుట్టూ ప్రదక్షణలు చేయడం జరిగింది.

## ఎర్రజెండా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

**విశాలాంధ్ర-మంగళగిరి:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ గుంటూరు పార్ల మెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను గెలిపించాలని ఆత్మ కూరు గ్రామంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో శనివారం ఇంటింటికి తిరు గుతూ కరపత్రాలను పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమ్యూ నిస్టు పార్టీ నాయకులు చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ జంగాల అజయ్‌కుమార్‌కు ఓటు వేయాలంటే కంకి కొడవలి గుర్తుపై, సీపీఎం మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేయాలి అంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎర్రజెండా పార్టీలను చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేసి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గజవల్లి వెంకటకృష్ణ, బి శ్రీనివాసరావు, నరసింహారావు, మరియదాసు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను గెలిపించుకోవాలి

**విశాలాంధ్ర-మంగళగిరి:** మంగళగిరిని సొంత కుటుంబంలా చూసుకున్న వ్యక్తి నారా లోకేష్ అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. మంగళగిరిలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ మేం ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు లోకేష్‌కు ఓటేస్తేనే న్యాయం జరుగు తుందని ఇక్కడి ప్రజలు ఘంటా పథంగా చెబుతున్నారు. నారా లోకేష్ 80 వేలకు పైగా మెజార్టీతో గెలుస్తారన్నారు. నాలుగున్నరేళ్లుగా మంగళగిరిలో లోకేష్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నూతన వధూవరులకు పెళ్లికానుక, అన్నా క్యాంటీన్, తోపుడు బండ్లు, కుట్టుమిషన్లు, రాట్నాలు అందించారు. ఎవరైనా చనిపోతే మట్టిఖర్చులకు సాయం వంటి అనేక విధాలుగా అండగా నిలిచారు. పార్టీలకతీతంగా కష్టాల్లో ఉన్నవారికి సాయం చేశారు.

## కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర-సత్తెనపల్లి :** జోరుగా ఆఖరి రోజు ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తన ఎన్నికల ప్రచారాన్ని విభిన్న శైలిలో నిర్వహించారు. ఉదయం ఎన్టీఆర్ గార్డెన్లో ఉదయపు నడకకు వచ్చిన పట్టణ ప్రముఖులతో ఆయన మమేకమ య్యారు అనంతరం రహదారులు వెంట కాలినడకన పయనిస్తూ చిరు వ్యాపారులను పలుకరించారు. దోశలు వేస్తూ టీ తయారు చేస్తూ సందడి చేశారు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పండ్ల వ్యాపా రులను కొబ్బరి కాయలు తదితర నిత్యవసర వస్తువులను విక్రయించే సామాన్య వర్తకులను ఆయన పలుకరించారు. సోమవారం జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని మీ సేవకులుగా మేము పని చేస్తాంమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో మీ రుణం తీర్చుకుంటానన్నారు.

## ఎన్డీఏ కూటమిని గెలిపించాలి : చదలవాడ

**విశాలాంధ్ర-నరసరావుపేట:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించాలని నరసరావుపేట టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవింద్ బాబు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శనివారం ఎన్డీఏ కూటమి, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి నుండి నరసరావుపేట వరకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ అరవింద బాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీ ట్రాక్టర్, టు వీలర్‌తో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రాను ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, నరసరావుపేట పార్లమెంటుతోపాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో అభ్యర్థులు గెలుపొందామన్నారు. ర్యాలీ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి హారతులు, పూలమాలతో స్వాగతం పలికారు.

## సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

**- బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**విశాలాంధ్ర-అద్దంకి :** ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించి బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.శనివారం ఆయన అద్దంకి కాకానిపాలెంలో మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 1510 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటిలో 337 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసులతో పాటు కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈవీఎం లను ధ్వంసం చేయడం.వివాదాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.శనివారం సాయంత్రం 6గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.పోలింగ్ స్టేషన్లకు 200 మీటర్ల దూరంలో ఓటర్లకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.పోలింగ్ ప్రశాంతంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## నిర్భయంగా ఓటు వేయండి

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారోన్**

**విశాలాంధ్ర - రేపల్లె :** ప్రజలే తమ నేతలును స్వయంగా ఎన్నుకొనే అమూల్యమైన అవకాశం భారతరాజ్యాంగం ఓటు ద్వారా మనకు కల్పించిందని ఆర్డీవో పేర్కొన్నారు.లోక్ సభకు,ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మే 13 సోమవారము ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుంది.ఈ ఎన్నికల్లో నిర్భయంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఆలోచించి ఒక ఓటుతో లోక్ సభ సభ్యుడిని,మరొక ఓటుతో శాసనసభ సభ్యుడిని ఎన్నుకొనే సదవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోండి అని రేపల్లె ఆర్డిఓ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఓటు మన హక్కుసామాజిక బాధ్యత అందుకే మే 13వ తేది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మీకు కేటాయించబడిన పోలింగ్ కేంద్రములో ఓటువేసి మీ సామాజిక బాధ్యతను నిర్వర్తించవలసినదిగా రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారోన్ తెలిపారు.

## ప్రచారం గప్ చుప్

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా ప్రచారం చేస్తూ మారుమో గుతున్న మైకులు గప్ చుప్ అయ్యాయి.పార్టీ అభ్యర్థులతో హోరెత్తిన ప్రచారం ముగిసింది. ర్యాలీలు,సభలు,అభిమాన నేతలను కీర్తిస్తూ పాడిన పాటలు, నినాదాలు మూగబోయాయి.ఎన్నికల ప్రచారా నికి చివరి రోజు కావడంతో రాజకీయ పార్టీల నేతలు చివరి ప్రచారం చేశారు.ఓటర్ల దగ్గరకు వెళ్లి తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు. సాయంత్రం లోపే ప్రచారం ముగించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రచారం ఆపివేశారు.ఎన్నికల సంఘం ఆదేశాలతో సాయంత్రం 6గంటలకు ముందే సభలు,సమావేశాలు ముగించారు. రాజకీయ పార్టీలు నియమించుకున్న రాష్ట్ర ఇంఛార్జ్‌లు పార్టీ కార్యాలయాల్లోనే ఉండాలని ఈసీ స్పష్టం చేసింది.నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ నియోజక వర్గాలు,25 లోక్‌సభ నియోజకవర్గాలకు మే 13 సోమవారం పోలింగ్ జరుగనుంది.ఓటర్లను ఏ విధంగానూ ప్రలోభాలాలకు గురిచేయకుండా ఈసీ చర్యలు తీసుకుంటోంది.బల్క్ మెసేజ్‌లపై నిషేధం విధించింది. సినిమా, టెలివిజన్,మరేదైనా మార్గం ద్వారా ప్రచారం నిర్వహించకూడదని స్పష్టంగా తెలిపింది. మద్యం షాపులను మూసి వేశారు.గత కొన్ని రోజులుగా హోరెత్తిన అభ్యర్థుల ప్రచారం మౌన ముద్రను దాల్చింది.

# 'కొండేపి'నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్**

**విశాలాంధ్ర-శింగరాయకొండ :** కొండేపి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా. నన్ను గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో ఐదేళ్లలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మ్యానిఫెస్టో రూపంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ శనివారం ప్రకటించారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శింగరాయకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదిమూలపు సురేష్‌తో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మర్రిపూడి, పొన్నలూరు మండల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే సంగమేశ్వర ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని ఎస్సీ కాలనీలకు స్మశాన వాటికలు ఏర్పాటు చేస్తామని అన్నారు. శింగరాయకొండ, మర్రిపూడి మండలాల్లో అసైన్డ్‌మెంట్ భూములను క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చారు. జలజీవన్ మీషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయితో పాటు మంచినీటిని సంఫరా చేస్తామన్నారు. పొగాకు, సుబాబుల్ రైతులకు అండగా ఉంటామని తెలిపారు.

మర్రిపూడి, శ్రీకాళహస్తి రైల్వేలైన్ పూర్తిచేస్తామని తెలిపారు. పాలేరు మరియు మున్నేరులో చెక్‌డ్యాంను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలను ఆధునీకరణ చేస్తామని, శింగరాయకొండను మునిసిపాలిటీగా చేసే బాధ్యత నాదని తెలిపారు. శింగరాయకొండ టౌన్‌లో దేవాదాయ సర్వీసు ఇమామ్‌ల రిజస్ట్రేషన్ కొరకు ప్రయత్నిస్తామని, మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.

## ఇండియా కూటమికి అండగా నిలవండి

**- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్**

**విశాలాంధ్ర - చీరాల :** వ్యక్తుల మధ్య చిచ్చు పెట్టే మత రాజకీయాలు పోవాలంటే కేంద్రంలో బీజేపీ పోయి ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.శనివారం జిల్లా కార్మికవర్గ ప్రజలకు ఇండియా కూటమి అభ్యర్థులను ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోదీని గద్దె దించాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు,చేసిన మేలేమి లేదని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు అమ్ముకుని కార్మికుల హక్కుల ను కాలరాస్తున్నారన్నారు.రైతు వ్యతిరేక చట్టాలతో రైతులను వేధించారని ప్రజా వ్యతిరేక చట్టాలతో ప్రజలను వేధిస్తున్న బీజేపీకి ఓటుతో కార్మికులు బుద్ధి చెప్పాలని సూచించారు.కేంద్రంలో బీజేపీ ఓడలంటే ఆంధ్ర ప్రదేశ్‌లో ఎంపీలుగా కాంగ్రెస్‌కు ఓటేయాలని కాంగ్రెస్‌తోనే, రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యమన్నారు.మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మనువు సిద్దాంతాన్ని అమలుచేయడం బీజేపీ ఎజెండా అని దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై వుందని రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటేసి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు.విచక్షణతో ఓటేయాలని దేశం పై ప్రేమతో కాంగ్రెస్‌కు అండగా నిలవాలన్నారు.

## భవిష్యత్తు కోసం టీడీపీని గెలిపించండి

**- దామచర్ల జనార్ధన్**

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** రాష్ట్ర భావితరాల భవిష్యత్తు కోసం టీడీపీ కూటమిని గెలిపించాలని ఒంగోలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం చెరువుకొమ్ముపాలెం, ఎరజర్ల, సర్వేరెడ్డిపాలెంతో పాటు ఒంగోలులోని 5,6 డివిజన్లతో పాటు ఒంగోలు గాంధీ రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో అందజేసి టీడీపీ అభ్యర్ధిని గెలిపించాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని, అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని, చదువుకున్న విద్యార్థులు కూడా పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముఖ్యంగా ఒంగోలు నగరం గడిచిన ఐదేళ్లలో అభివృద్ధిలో ఒక్క అడుగు ముందు కెళ్లలేదని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇళ్ల పట్టాల పేరుతో ప్రజలు మరోసారి మోసపోయారని పేర్కొన్నారు. పోతురాజుకాలువ నిర్మాణం పూర్తి కావాలన్నా, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండాలన్నా, జిల్లా కేంద్రమైన ఒంగోలు నుంచి చుట్టుపక్కల గ్రామాలకు రోడ్డు కనెక్టివిటి కోసం బ్రిడ్జిల నిర్మాణం జరగాలన్నా మరోసారి టీడీపీని గెలిపించాలన్నారు. గడిచిన ఐదేళ్లలో ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే వారిని మోసంచేశారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల వలన పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని తనను గెలిపించాలని కోరారు.

## వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ రూమ్ పరిశీలన

**విశాలాంధ్ర - బాపట్ల :** ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించడానికి కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం పరిశీలించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ కెమెరాలు అమర్చడం,వాటి పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు.తదుపరి సి-విజిల్ యాప్ కంట్రోల్ రూమ్ పరిశీలించారు. తొలుత బాపట్ల హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**విశాలాంధ్ర - బాపట్ల :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో 08643-297802 టోల్ ఫ్రీ నెంబర్‌ను, 1950 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్నికల నిర్వహణలో పౌరులంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## చింతపల్లిపాడులో స్వల్ప ఉద్రిక్తత

**విశాలాంధ్ర - యద్దనపూడి :** మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చింతపల్లిపాడు గ్రామ టీడీపీ కార్యకర్తలు ప్రచార నిమిత్తం సెంటర్ నుండి యనమదల వైపు వెళుతుండగా అదే మార్గంలో వలపర్ల వెళ్తున్న బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగామ సురేష్ కారు ఆపి టీడీపీ వాళ్ళు పెట్టిన సైకో పోవాలి సైకిల్ రావాలి అనే పాటను ఆపవలసిందిగా టీడీపీ కార్యకర్తలను కోరగా స్వల్ప ఉధృత నెలకొల్నట్టు స్థానికుల సమాచారం అనంతరం నందిగామ సురేష్ కార్యకర్తలతో కలిసి యద్దనపూడి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు నమోదు చేయవలసినదిగా కొరగా ఎస్సై లేకపోవడంతో కంప్లైంట్ రాసి ఇచ్చి వెళ్లినట్లు సమాచారం.